

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,11 జనవరి 2026

8 పేజీలు


### రహదారుల అభివృద్ధికి

# రూ.3 వేల కోట్లు నిధులు విడుదల

- రూ.12 కోట్లతో కోపల్లె వంతెనకు భూమి పూజ చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- డిప్యూటీ స్పీకర్, రఘురామ, ఎమ్మెల్యే పులపర్తి, మంతెన రామరాజు





**ఉండి/భీమవరం,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఒక ఏడాదిలో రహదారుల అభివృద్ధికి రూ.3 వేలకోట్లు నిధులు విడుదల చేసామని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఉండి మండలం కోపల్లెలో రూ.12 కోట్లతో కోపల్లె వంతెనకు భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా ఆర్అండ్‌బి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది గత ఐదేళ్లలో ప్రభుత్వం కనీసం రహదారులను రెన్యువల్ కూడా చేయలేదు నేడు ఆ రోడ్లను అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు గుంతల రహిత రహదారుల లక్ష్యంగా రూ.1000 కోట్లతో 23,000 కిలోమీటర్ల రహదారులను తీర్చిదిద్దాము నేడు దాదాపు 17 వేల కిలోమీటర్ల రహదారులను రెన్యువల్ చేయడం జరుగుతుంది నేడు సూపర్ సిక్స్ పథకాలను 90శాతం అమలు చేసాం.గత ప్రభుత్వం పోలవరాన్ని పక్కన పెడితే నేడు మేము పరుగులు పెట్టిస్తున్నాం రాష్ట్రంలో ప్రస్తుతం రూ.3,380 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి పశ్చిమ గోదావరి జిల్లాలో జిల్లాలో మొత్తం 1497 కి.మీ ఆర్ అండ్ బీ రోడ్లు ఉండగా రూ.232.52 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నాం మొత్తంగా పశ్చిమగోదావరి జిల్లాలో రూ. 232.52 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం భీమవరంలో రూ.54.43 కోట్లు, ఉండిలో రూ.54.20 కోట్లు, తాడేపల్లిగూడెంలో రూ. 31.06 కోట్లు, ఆచంటలో 13.08కోట్లు, పాలకొల్లులో రూ.42.64 కోట్లు, నర్సాపురంలో రూ.10.27కోట్లు తణుకులో రూ.26.84 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం ఉండి నియోజకవర్గంలో రూ.5కోట్లతో చేబ్రోలు - ఉండి రోడ్డు.రూ.4కోట్లతో భీమవరం -గుడివాడ రోడ్డు...రూ.12 కోట్లతో భీమవరం -గుడివాడ రోడ్డులో

- తరువాయి 2లో..

### పేదలకు మెరుగైన వైద్యం

## అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ.30 లక్షలతో ఆయుర్వేద ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదమధ్యతరగతివర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యంఅందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జలవనులశాఖ డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోరూ.30లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా స్థలాన్ని పరిశీలించి రూ12.60 కోట్లతో నిర్మితమవుతున్న కొత్త ఆసుపత్రి భవన ప్రాంతంలో జరుగుతున్న సుందరీకరణ పనులను, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్ పనులను, కొత్తకోలై చెరువు వద్ద, బ్రాడీపేట తూర్పు కాపుల కళ్యాణమండప పనులను మంత్రి పరిశీలించారు. ఆయా పనులపై అధికారులతో సమీక్ష చేసిన మంత్రి మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులతో పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులునిలిచిపోవడమే కాకుండా టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపనులు

- తరువాయి 2లో..

### స్వచ్ఛమైన నీరు అందించడమే

## కూటమి ప్రభుత్వం లక్ష్యం

- డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు



**పాలకోడేరు,మేజర్‌న్యూస్;** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు అన్నారు. పెన్నడ అగ్రహారం గ్రామంలో శనివారం నాడు మైక్రో వాటర్ ఫిల్టర్ లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయిన పెన్నడ అగ్రహారంలో ఎప్పటినుంచో దశాబ్ద కాలంగా చేపల చెరువుల కారణంగా త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండటం వలన 1200 రా వాటర్ ఉండటంతో చాలా మంది ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. జల్ జీవన్ మెషిన్ ద్వారా గ్రామస్తుల సహకారంతో 4 కిలోమీటర్ దూరంలో ఉన్న కెనాల్ ద్వారా జల్ జీవన్ పథకంలో బాగంగా గ్రామస్తుల సహకారంతో పైప్ లైన్ నిర్మించుకోవడం జరిగింది.250కె మంచి రావాటర్ తీసుకోచాం అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 1400కోట్ల

- తరువాయి 2లో..

# సంక్రాంతి అంటేనే రైతుల పండుగ

- ఘనంగా సంబరాలు ప్రారంభించిన మంత్రి పార్ధసారధి,ఎంపి మహేష్





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.తొలుత రిబ్బన్ కట్ చేసి వివిధ పోటీల్లో ఏర్పాటు చేసిన పశువులు గేదె దూడల, దున్నలను తిలకించి,టాస్ వేసి కబాడీ పోటీలు ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశ ప్రగతిలో పాడి పంటలు ప్రముఖ పాత్ర అన్నారు. దేశ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమది ప్రముఖ స్తానం ఉందన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగ అన్నారు. రైతు అరుగాళ్ళు కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చిన రోజు కుటుంభం మొత్తం భార్య పిల్లలతో సంతోషంగా చేసుకొనే ఏకైక పండుగ సంక్రాంతి అని అభివర్ణించారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం పిల్లలు సుదీర ప్రాంతాల్లో దేశ విదేశాల్లో ఉండే వారంతా తమ సొంత గ్రామాలకు వచ్చి కుటుంబంతో సంతోషంగా గడుపుకునే ఏకైక తెలుగు పండుగ సంక్రాంతి అన్నారు.రైతుల ప్రగతికి ఆర్థికాభివృద్ధికి కృష్ణ మిల్క్ డైరీ వారు సుమారు. రూ.2లక్షల రుణాలు అందిస్తున్నారని

- తరువాయి 2లో..

# ఘనంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి జన్మదిన వేడుకలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ పార్టీ నాయకులు, అభిమానులు మాజీ జడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు జన్మదిన వేడుక ఆయన కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కుమార్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కుక్కల ధర్మరాజు, ప్రజా ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కురు) రవి, కౌన్సిలర్ నెకురు కిషోర్, ఉగ్గం ప్రసాద్ రఫీ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి మహమ్మద్ ఉమర్ షరీఫ్, పట్టణ కార్యదర్శులు చిత్తపురి శేఖర్, వీరవల్లి సోమేశ్వరరావు. విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరిఫ్ సోషల్ మీడియా అధ్యక్షులు మనోజ్ లక్కవరం నాయకులు పత్తి వీరస్వామి నాయుడు, రాంబాబు, అమ్మపాలెం మధ్యాహ్నం శ్రీను ఓనమాల జయరాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మస్తాన్వలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిర్రా రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షులు గద్దల కిరణ్ కుమార్, నియోజవర్గ బీసీ సెల్ నాయకులు జీడి కంటి రామారావు, శ్రీనివాసపురం సీనియర్ నాయకులు పోల్నాటి శ్రీనివాసరావు, పంచవరపు శ్రీను, వసంతాటి అశోక్ కలపాల రంగ ప్రసాద్, పులపాకుల గాంధీ, జ్ఞాని, ఎస్సీ పేట యువ నాయకులు దిరిసిపోము సోమరాజు, మద్దిపాటి ఉదయ్, ముప్పిడి విష్ణు, యాక్టర్ భాష, జమీర్,అబ్బాస్, కడిమి కిరణ్, ఉర్లాపు రవి, మర్రి నాగరాజు, అనుములంక శ్రీను, ముప్పిడి ఏలి,ముప్పిడి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ముప్పిడి శ్రీనివాసరావు తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ 45 రోజులు నిరసన

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐసిసి ఆధ్వర్యంలో 45 రోజులు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి కే.బి.ఆర్.నాయుడు వెల్లడించారు. ఇందులో భాగంగా ఈనెల 11వ తేదీ ఆదివారం జిల్లా కేంద్రం భీమవరంలో నిరాహారదీక్ష, 30వ తేదీన కలెక్టరేట్ ముట్టడి చేపట్టామన్నారు. తాడేపల్లిగూడెం సవిత్రుపేటలో గల నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తీసివేయడం బిజెపి దుశ్చర్యగా పేర్కొన్నారు. కేంద్రం తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 2029 లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ తిరిగి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మారుస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మార్నీడి బాబ్జి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంకం



సీతారాం, కిసాన్ సెల్ అధ్యక్షులు బోనం రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకర రాజ్ కుమార్, తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కదలి రామారావు, బాలబొమ్మల శ్రీనివాస్, పొన్నాడ శోభనాద్రి, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో సుకన్య సంరక్షణ యోజన పోస్టల్ ఖాతాలు



**– శాసనసభ్యులు చిర్రి బాలరాజు సహాయం**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఆడపిల్లలకు వారి భవిష్యత్ భద్రత కల్పించాలనే లక్ష్యంగా చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సుకన్య సంరక్షణ యోజన పథకం కింద రూ.10 వేలు తో 50 మంది ఆడపిల్లలకు పోస్టల్ ఖాతాలను శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెరిపించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన నగదును పోలవరం ఎమ్మెల్యే బాలరాజు కుమార్తె చిర్రి కీర్తన చే పోస్టల్ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్ భద్రతే నా జీవిత లక్ష్యం అన్నారు. పుట్టినరోజును సేవకు అంకితం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి చిర్రి కృష్ణయ్య, సంబంధిత పోస్టల్ శాఖ అధికారులు, పాల్గొన్నారు. ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ఎమ్మెల్యే బాలరాజు సేవా దృక్పథనికి మరో మైలురాయిగా నిలిచిందని పలువురు కొనియాడుతున్నారు.

# 12న సిటీ కేబుల్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** గత 3 దశాబ్దాలుగా సిటీ కేబుల్ ప్రసారాలతో ప్రజల మన్ననలు పొందుతున్న జంగారెడ్డిగూడెం కమ్యూనికేషన్ నెట్ వర్క్ ( సిటీ కేబుల్ ) ఈ ఏడాది మరలా సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహించనుంది. పట్టణంలోని జెపి సెంటర్ మైదానం వద్ద సంక్రాంతి సంబరాల వివరాలు వెల్లడించేందుకు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి పాలపర్తి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ సంస్థ ఆధ్వర్యములో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నామన్నారు. ప్రజలందరి సహకారంతో ఈ నెల 12వ తేదీన జెపి సెంటర్ మైదానం వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి మహిళలలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని ఈ పోటీలో గెలుపొందిన విజేతలతో పాటుగా పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి అందిస్తామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి జబర్దస్త్ ఆర్టిస్టులు ఢీ షో ఆర్టిస్టులు, జూనియర్ ఆర్టిస్టులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశములో సిటీ కేబుల్ మేనేజర్ కే. హనుమాన్ కుమార్ , ప్రోగ్రామింగ్ డైరెక్టర్ బి. అజయ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్లు నిధులు విడుదల

మొదటిపేజి తరువాయి

బొండాడ డ్రైన్‌పై కోపల్లె వంతెన పునర్నిర్మించుటకు నిధులు మంజూరు చేసాం. వీటితో పాటు అదనంగా ఫాత్ హోల్ మిషన్ ప్రోగ్రామ్, వివిధ పథకాల కింద మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగింది.

**– భీమవరంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఘన స్వాగతం –**

పశ్చిమగోదావరి జిల్లాకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికిలో సరి వద్ద స్వాగతం పలికిన జిల్లా ఆర్&బిశాఖ ఉన్నతాధికారులు అనంతరం భీమవరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు నివాసానికి విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికిన రఘురామకృష్ణంరాజు,ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఉండి నియోజకవర్గం టిడిపినేతలు, కార్యకర్తలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన భీమవరం ఎమ్మెల్యే అండ్ పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అనంతరం భీమవరం నుంచి కోపల్లె వంతెన వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈర్యాలీలో రఘురామ కృష్ణంరాజు, పులపర్తి రామాంజనేయులు మంతెన రామరాజుర్యాలీ సందర్భంగా భీమవరంలో గజమాలతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికిఆత్మీయ స్వాగతంర్యాలీలో మంత్రికి జననీరాజనం పలికిన కూటమిపార్టీ నేతలు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజి తరువాయి

విధ్వంసమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి కొత్త ఊపిరి పోసిందన్నారు. వైద్యరంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

మొదటిపేజి తరువాయి

జల్‌జీవన్ పథకం శంకుస్థాపన చేయడం జరిగింది. ఆర్ డబుల్యూ ఎస్ అధికారుల సహకారంతో మంచినీటి పథకాలను అన్ని గ్రామాల్లో పూర్తిచేయటం జరుగుతుందని తెలిపారు. కెనరా బ్యాంక్ స్నేహితుల సహకారంతోఉండి నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో మైక్రోవాటర్ ఫిల్టర్‌లను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్లా అనూష సత్యనారాయణ కూటమి నాయకులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి అంటేనే రైతుల పండుగ

మొదటిపేజి తరువాయి

రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు పశుపెంపకం,పాడి పంటలకు అనేక పథకాల ద్వారా ఆర్థిక రుణాలు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్రాంతి పోటీలకు ప్రోత్సాహ బహుమతిగా మంత్రి రూ.10 వేలు, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ రూ.10వేలు చొప్పున కమీటీ సభ్యులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్,నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పశు సంవర్ధకశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోటీలు జనవరి సంక్రాంతికి 9,10,11.వ తేదీలలో కనీ వినీ ఎరుగని బ్రహ్మాండమైన సంక్రాంతి సంబరాలు మీర్జాపురం గ్రామంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి, పోటీలో పాల్గొన్న విజేతలకు మెగా నగదు బహుమతులు ప్రకటించారన్నారు.

**పాడి పశువులకు పాల పోటీలు**

**– ఆవు దూడలకు అందాల పోటీలు –**

11వ,తేదీన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. మరియు పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతి ప్రదానం చేయబడును. మూడురోజుల గంగిరెడ్డి విన్యాసాలు, గొబ్బెమ్మలు,ఆటల పోటీలు రక రకాల విన్యాసాలు జరుగును. ఈ పోటీల్లో పాల్గొన వలసిన వారు నమోదు చేసుకోవాలని వారిది కమిటీ కోరింది.

# ఎన్.ఆర్.ఐ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



అగిరిపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధి పోతవరప్పాడు గ్రామ శివారు గోపాలపురంలో గల ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల శనివారం మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా పాల్గొన్న ఏలూరు ఆర్‌టీఓ ఎస్.బాలేందు శేఖర్, కృష్ణా వేనీ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (అగిరిపల్లి) మరియు అన్నపూర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అతిథులుగా సంస్థ చైర్మన్ డా. రావి వెంకట్ రావు,సీఈఓ ఎం. తేజ సాయి, ప్రిన్సిపాల్ డా.సి.నాగ భాస్కర్ , డైరెక్టర్ డా. జి.సాంబ శివ రావు పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రంగవల్లులు, సంప్రదాయ వస్త్రధారణ, భోగి పండుగ విశేషాలు, సంప్రదాయ ఆటలు ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.సి.నాగ భాస్కర్ మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడమే కాకుండా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.

## బీజేపీ నేత తోకల రామ్మోహనరావు మృతి పార్టీకి తీరనిలోటు

### - జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : మాజీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తోకల రామ్మోహన్ రామ్మూర్తి భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి అన్నారు. శనివారం పొలమూరులోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా 30 ఏళ్లపాటు దళిత మోర్చా జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేసి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, పెనుమంట్ర ఎంపీపీ కర్రీ నారాయణరెడ్డి (వాసు రెడ్డి) జనసేన జడ్పిటిసి గుండా జయప్రకాష్ మండల పార్టీ అధ్యక్షులు గోపిరాజు మారుతీ కృష్ణ, వాడపల్లి పృథ్వీరాజ్, వెంద్ర కొండలరావు, కర్రీ కృష్ణారెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు గూనేపల్లి పుల్లాజీ, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గోపి సుందర రావు, దుర్గా ప్రసాద్, తుపాకుల గోవిందా చార్యులు, మోహనరావు చిత్రపటానికి నివాళులర్పించిన వాటిలో ఉన్నారు.

## ఘనంగా ఆదివారపు పేటలో జాతర ఉత్సవాలు



ఏలూరు, మేజర్ న్యూస్ : స్థానిక ఆదివారపు పేట జాతర కొలుపుల కమిటీ వారి ఆధ్వర్యంలో జాతరలో భాగంగా అమ్మవారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్టేడియం సెంటర్లో కొలువులో కొలువై ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక వాహనానికి వివిధ రకముల పుష్పాలతో అందంగా అలంకరించి బేతబూతల కళాకారులు, ఆదివారపు పేట శ్రీ షిరిడి సాయి ప్రేమ్ మందిర్ మహిళా కోలాట బృందం చే కోలాటం నృత్య ప్రదర్శన, శివ పార్వతులతో అఘోరీల నృత్య ప్రదర్శన, కన్నెలతో డాన్స్,తీన్మార్ డప్పులతో నగర పురవీధులలో అమ్మవారిని పాదయాత్రగా సంచరించరు.

అమ్మవార్లకు,పోతురాజు బాబు ఘటాలకు నగరపుర ప్రజలు పసుపు నీరు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉద్యోగులు సహకారంతో వాలీబాల్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్





జీలుగుమిల్లి మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీలో ఉద్యోగులంతా ఒకటయ్యారు. యువతకు మంచి మార్గాన్ని చూపాలనే సంకల్పంతో అంతా ఒక తాటిపైకి వచ్చారు.యువతను కూడా ఉద్యోగం వైపు వెళ్లేలా ఆలోచన రావాలంటే వారికి ప్రేరణ అవసరమని భావించారు. ఓ కార్యక్రమాన్ని చేయాలనే ఆలోచనలోనే పుట్టిందే ఉద్యోగుల సహకారంతో వాలీబాల్ పోటీలు ఉన్నత స్థానంలో ఉన్నారు కాబట్టే చేయగలుగుతున్నారని,యువతకు అర్థమయ్యేలా చేసేందుకే మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు.జీలుగుమిల్లి మండలంలోని గంగన్నగూడెం పంచాయతీలో గంగన్నగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కోర్స వెంకటలక్ష్మి మండల స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు మండలంలో ఉన్న 22 వాలీబాల్ జట్లు పాల్గొన్నారు. మొదటిరోజు 10 గ్రామాల వాలీబాల్ టీమ్స్ తలపడ నున్నాయి. ఆదివారం 12 టీమ్స్ ఆడ తారు. మూడవరోజు ఫైనల్ విజేతలు తలపడనున్నాయి. అని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ టి గంగన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగన్నగూడెం, దిబ్బగూడెం, పాములవారిగూడెం గ్రామాలకు చెందిన ఉద్యోగులు, గ్రామస్తులు, సర్పంచ్ గా తన సహకారంతో ఆటల పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.15,116 లు, రెండవ బహుమతి రూ 10,116, మూడవ బహుమతి రూ.7,116, నాలుగవ బహుమతి రూ.5,1116, ముగ్గుల పోటీ విజేతలకు రూ 6వేలు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ ప్రజలు ఉద్యోగులు కొమరం సత్యనారాయణ, తాటి వెంకటేశ్వరరావు, సోమరాజు మాస్టారు, దార బోయిన దుర్గారావు, కోర్స నాగేశ్వరరావు, కూరం ప్రసాద్, మొడియం ఆనందరావు, కోర్స రాజు, కుంజా రాంబాబు, గ్రామ ప్రజలు ఉద్యోగులు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువులపై రైతులకు అవగాహన



చాట్రాయి,మేజర్ న్యూస్, మండలంలోని పర్వతాపురం గ్రామంలో రామ్ సీడ్స్ లిక్విడేషన్ ఎరువుల గురించి రైతులకు వాడే విధానం దానివల్ల ఉపయోగాలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ వీసోల్ లో ప్రస్తుత సీజన్లో మొక్కజొన్న, వరి అవసరమైన పోషకాలు, పొటాషియం,సల్ఫర్ ఉంటుంద న్నారు. వీసోల్ సూక్ష్మ పోషకాల గ్రహించే సామర్థ్యాన్ని మొక్కలో పెంచుతుందనీ, మొక్కలలో ఎంజైమ్,విటమిన్ శాతాన్ని పెంపొం దింస్తుందని, నాణ్యమైన, అధిక దిగుబడి అందిస్తుందన్నారు. వీసోల్ ప్రతికూల వాతావరణాన్ని సైతం మొక్కలకు తట్టుకునే శక్తిని అందిస్తుందనీ, సల్ఫర్ త్వరగా మరియు ఎక్కువ కాలం మొక్కలకు అందేలా చేస్తుందనారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పి శివ,ఎం నరసింహారావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం



కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల భూమి హక్కుల పట్ల నమ్మకం భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ బాధ్యతని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భాగంగా ప్రభుత్వం కొత్త సంవత్సర కానుకగా పాత ముఖ్యమంత్రి ఫోటోలకు బదులుగా రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస పుస్తకములను కూటమి నాయకులు రెవెన్యూ అధికారులతో కలిసి పంపిణీ చేసారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించి భూ వివాదాలు లేని భవిష్యత్తును అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ. ఆర్ఐ శ్యామల.డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మాం. తిరుమాని పాండురంగారావు.కొకా తాతయ్య. బళ్లా రాజు.తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు. విఆర్ఓ డేవిడ్ రాజు. తదితరులు పాల్గొన్నారు.

## ఆహారంపై తగు జాగ్రత్తలు : ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ బి కృష్ణ



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ఆర్ఆర్ పేటలో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మోకాళ్లు,కీళ్ల నొప్పులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి నేటికీ మూడే ళ్లు పూర్తి కావస్తుంది.ఆసుపత్రి ఎండి డాక్టర్ బి కృష్ణ రోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్లకే కీళ్ల సమస్యలు,మోకాళ్ళ సమస్యలతో జనం బాధపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా మాంసాహారం పట్ల పూర్తి జాగ్రత్తతో ఉండాలని,అది ఎంత తక్కువ తీసుకుంటే అంత మంచిదని అన్నారు. కాయగూరలు,ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. చుట్టుపక్కల 30 గ్రామాల నుండి వేలాదిమంది పేద రోగులు శిబిరం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రతి నెల 2 వ శనివారం ఈ శిబిరం నిర్వహిస్తున్నారు. పేద రోగులు అందరూ ఈ వైద్య సేవలను పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాలలో తప్పులు సరి చేసుకోవాలి



– జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులు సరి చూసుకుని కొత్త పాసు పుస్తకాలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు.మీ పాసు పుస్తకాలలో ఉన్న తప్పుల వివరాలను ఫోటో, పేరు,సర్వే నెంబరు, విస్తీర్ణ, ఆధార్ నెంబరు, వంటివి ఏమైనా తప్పిదాలు ఉంటే పరిశీలించుకుని సరి చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని శేరేపాలెం కొత్తపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతులను కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో రైతులు ఇంటి వద్దకు వెళ్లి సంబంధించిన పాసు పుస్తకంలో వివరాలు ఏమైనా తప్పులుగా ఉంటే వాటిని పరిశీలన చేసుకోవాలని సూచించారు.దీనికోసం రెవిన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నారని అన్నారు. జాయింట్ ఎల్‌పిఎంలుగా ఉన్నవి ఎక్కడ తప్పులు ఉన్నవి కరెక్టుగా చేయించుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, తాహసిల్దార్ రాజ్ కిషోర్,వీఆర్వోలు, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు ఉన్నారు.

# కోడిపందాలు వద్దు : సిపిఎం నిరసన




**నరసాపురం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు పేకాట జుజాం గంజాయి వంటి చెడు సాంప్రదాయాలను కట్టడి చేసి నిర్మూలించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా కోడిపందాలు పేకాట, జూజంను, ప్రోత్సహించ వద్దు, పేకాట కోడిపందాలు వ్యతిరేకించండి, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ తెలుగువారి పండుగైనా సంక్రాంతి సందర్భంగా చెడు వ్యసనాలునిర్వహించకుండా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పోలీస్ యంత్రాంగం ముందుకు సంప్రదాయాన్ని కాపాడాలన్నారు.హైకోర్టు ఉత్తర్వులను ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం తూచా తప్పకుండా పాటించాలి అన్నరు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు,కోడి లక్ష్మణ్, కమిటీ సభ్యులు పున్నని అప్పలనాయుడు ,వాసా రామలింగం, పైలా అప్పలనాయుడు ,బొడ సింగ్ అప్పారావు, గటెం నరేష్ పులపర్తి సత్యనారాయణ మల్లినిడి సురేష్ బొక్క సుబ్బారావు సందక దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల బరులు ధ్వంసం చేసిన సిఐ విల్సన్,ఎస్ఐ సుధీర్



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్** మండలం లోని పంగిడిగూడెం, పి. కన్నాపురం మరియు లైన్ గోపాలపురం గ్రామాలలో కోడిపందాలు నిర్వహించేందుకు సిద్ధం చేసిన బారులను భీమడోలు ఇన్‌స్పెక్టర్ యు.జే. విల్సన్ ,ద్వారక తిరుమల ఎస్ ఐ సుదీర్ తమ సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు గ్రామస్తులకు పండుగల పేరుతో నిర్వహించే కోడి పందేలు, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు చట్టరీత్యా నేరమని, వాటిలో పాల్గొంటే కఠిన చట్ట పరమైన చర్యలు తప్పవని స్పష్టంగా తెలిపారు.అదేవిధంగా గ్రామీణ యువతను అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంచి, సాంప్రదాయ క్రీడలు ,సానుకూల కార్యక్రమాల వైపు మళ్లించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వైసీపీ పార్టీతో పాటు అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలి



– సమన్వయ కమిటీ సమావేశంలో పార్లమెంటు పరిశీలకులు మురళీకృష్ణ రాజు

**నరసాపురం, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధుల సమావేశం శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పార్లమెంటు పరిశీలకులు మురళీకృష్ణ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీతో పాటు అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకటరమణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ,ఎస్సీఈసీ మెంబర్ పిడి రాజు,ఎస్సీఈసీ మెంబర్ అండ్ స్టేట్ మోస్ట్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ కార్పొరేషన్ ప్రెజెంట్ పెండ్ర వీరన్న, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పప్పుల రామారావు, జిల్లా జనరల్ సెక్రెటరీ పాల రాంబాబు, నరసాపురం టౌన్ ప్రెసిడెంట్ కామన బాల సత్యనారాయణ, నరసాపురం మండల అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు,మొగల్తూరు మండల అధ్యక్షులు రేవు నారాయణ రాజు స్టేట్ అగ్నికుల క్షత్రియ అధ్యక్షులు తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీ బొక్క రాధా కృష్ణ,స్టేట్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ దొంగ మురళి కృష్ణ, స్టేట్ పంచాయతీ రాజ్ విభాగం జనరల్ సెక్రెటరీ గిరి,స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ జాన్ కెన్నెడీ,జిల్లా ఇంటలెక్చువల్ ఫారం జిల్లా అధ్యక్షులు వంగలపూడి జకరయ్య,జిల్లా పార్టీ సెక్రటరీ కడలీ రాంబాబు నియోజవర్గ యువజన విభాగ అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలుసులమ్మకు లక్ష గాజుల పూజ : పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం ,మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం గ్రామదేవత బలుసులమ్మ జాతర మహోత్సవంలో భాగంగా శనివారం లక్ష గాజుల పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో భాగంగా 11 రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ మహిళలకు అమ్మవారి గాజులను అందజేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, అందరికీ సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజిబాబు, వర్తనపల్లి కాశి, మద్దాల మణికుమార్, పాలూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణ మూర్తి, వాడపల్లి సుబ్బరాజు, పసల కొండ, పట్నాల రాంపండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కోట్లమ్మ అమ్మవారి జాతర

– పాల్గొన్న వైఎస్ఆర్సిపి కో– ఆర్డినేటర్ వడ్డీ రఘురాం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఆరుగొలను గ్రామంలో కోట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి ముఖ్య అతిధిగా మన తాడేపల్లిగూడెం వైస్సార్సీపీ ఇంచార్జి వడ్డీ రఘురాం నాయుడు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ప్రజలందరూ పచ్చని పాడి పంటలతో ఆయురారోగ్యా లతో ఉండాలని ఆ అమ్మ వారి కరుణా కటాక్షం అందరికి మెండుగా ఉండాలని అమ్మవారిని వేడుకుని కోట్లమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు వడ్డీ రఘురాం ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలి

– విజ్ఞానంతో పాటు సంప్రదాయాలను పాటించాలి : ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు,మేజర్ న్యూస్ :** భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు సంక్రాంతి సంబరాలు ఎంతగానో ఉపకరిస్తాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు నియోజకవర్గ స్థాయిలో రాబోయే సంక్రాంతి పురస్కరించుకుని తణుకు జడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో పాటు పిల్లలకు సాంప్రదాయాన్ని నేర్పించడం ద్వారా ఉత్తమ సమాజాన్ని నిర్మించుకోగలమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రాధాకృష్ణ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు

# పేదల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్





**దెందులూరు, మేజర్ న్యూస్:** చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ సేవలతో పండగల వేళ చిన్నారుల మోములో వెల్లి విరిసిన ఆనందం – మర్యాద పూర్వక కానుకగా తనకు వచ్చిన వేలాది శాలువాలతో చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ద గివ్ బ్యాక్ కార్యక్రమం పేరుతో వరుసగా రెండవ ఏడాది సైతం సంరక్షణ కేంద్రాల్లోని చిన్నారులకు దుస్తులు కుట్టించి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందించారు. పెదపాడు మండలంలో జరిగిన మహోన్నత సేవ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని చిన్నారులకు దుస్తులతో పాటు నోట్ బ్లూక్స్,పెన్నులు అందజేసిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి దెందులూరు మండలం వేగవరంలోని బాలల సంరక్షణ కేంద్రంలో చిన్నారులకు గివ్ బ్యాక్ కార్యక్రమంలో భాగంగా నూతన వస్త్రాలతో పాటు స్వీట్లు అందజేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ .చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీమణి రాధారాణి, కుమార్తె చింతమనేని నవ్యశ్రీ సైతం స్వయంగా పాల్గొని దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు సంరక్షణ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు , ముఖ్యంగా బాలికలకు శాలువాలతో తయారు చేయించిన దుస్తులతో పాటు మగ పిల్లలకు రెడీమేడ్ దుస్తులు సైతం అందించి వారికి పండగ వేళ మరింత ఆనందాన్ని పంచుతున్న చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు. శాలువాలతో బాలికలకు దుస్తులు కుట్టే అంశంలో నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు సంరక్షణ కేంద్రాలను గుర్తించి, నిర్వాహకుల సహకారంతో పండగకు 5నెలల ముందు నుంచే బట్టలు కుట్టడానికి అవసరమైన వారి కొలతలు తీసుకోవటం, వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టైలరింగ్ కేంద్రాల వద్ద బట్టలు కుట్టించి వాటిపై ఆయా బాలికల పేర్లు వారి సంరక్షణ కేంద్రాల పేర్లు రాసి స్వయంగా వారికి అందించడం సేవా కార్యక్రమంలో చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ చూపిస్తున్న చిత్తశుద్ధికి నిదర్శనం అంటూ పలువురు ప్రశంసిస్తూన్నారు.

# ప్రజలు సంతోషంగా ఉంటే వైసీపీ తట్టుకోలేకపోతోంది



**– తిరుమలలో మద్యం సీసాలు వేయటం ఆ పార్టీ కుట్రల సంస్కృతికి నిదర్శనం**

**– సంక్రాంతి సంబరాల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** గోపాలపురం నియోజకవర్గం వేళ్ళ చింతలగూడెం, నూజివీడు నియోజకవర్గం మీర్జాపురంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఉదయం 11 గంటలకు వేళ్ళ చింతలగూడెం చేరుకున్న ఎంపీ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపీ మాట్లాడారు. రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో ఉంటే వైసీపీ పార్టీ మాత్రం కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా పవిత్రమైన తిరుమలపై వైసీపీ నీచ రాజకీయాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వైసీపీ నేతలు, వారి సాక్షి మీడియా కలిసి ఖాళీ మద్యం సీసాలు తెచ్చి కొండపై పడేసి, ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.ఇటీవల వైకుంఠ ద్వార దర్శనాలను ప్రభుత్వం, టీటీడీ కలిసి అత్యంత కట్టుదిట్టంగా, భక్తులకు సౌకర్యంగా అద్భుతంగా నిర్వహించారనీ, దీన్ని తట్టుకోలేకపోయిన వైసిపి నేతలు మద్యం సీసాలు వేసి తిరుమలను అపవిత్రం చేసే కుట్రకు తెరతీసారన్నారు.మధ్యాహ్నం నూజివీడు నియోజకవర్గం మీర్జాపురంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి ఎంపీ పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన పశువుల ప్రదర్శనను, పాడి ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించి,ఉత్తమ పశువుల పెంపకదారులకు మంత్రితో కలిసి బహుమతుల ను అందజేశారు. విజయా డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మంత్రి, ఎంపీలకు పశు ప్రదర్శన వివరాలను తెలియ చేశారు.

## చదువుతోపాటు సాంప్రదాయాన్ని అలవర్చుకోవాలి : విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గౌతమి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ కుటుంబ సభ్యులు, సమాజాన్ని ఐక్యంగా కట్టిపడేస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, విలువలను కూడా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. గౌతమి విద్యాసంస్థలు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన,టిడిపి,బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రావిపాడులో భూముల రీసర్వేపై గ్రామసభ : తహసీల్దార్ ఫాజిల్



**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలం రావిపాడు గ్రామంలో శనివారం రీసర్వే గ్రామసభ నిర్వహించారు. అనంతరం రికార్డులలో దొర్లిన పొరపాట్లను సరి చేయుటకు గానుఈ గ్రామసభ నిర్వహించినట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు.ఈ గ్రామసభలు ఆదివారం నుంచి మంగళవారం వరకు రావిపాడు గ్రామంలో జరుగునని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ వ్యవసాయ భూమికి సంబంధించిన రికార్డులలో తప్పులను సరి చేయించుకొనవలసిందిగా ఆయన రైతులకు తెలియజేసారు.ఈ గ్రామసభలో నీటి సంఘం డి సి ప్రెసిడెంట్ రామభద్ర రాజు, రావిపాడు సర్పంచ్, రైతులు,డిప్యూటీ తహసీల్దార్,ఆర్ఐ రాంబాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# మిధ్యగా మారిన దివ్యాంగురాలి విద్య

**– 10వ తరగతి పరీక్షలకు తయారైందుకు కొరవడిన సహకారం**

**భీమడోలు ,మేజర్ న్యూస్:** మల్కి మహమ్మద్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వారా పదవ తరగతి పరీక్షలకు హాజరు కావలసిన దివ్యాంగురాలు పరీక్షలకు హాజరు వివాదస్పదంగా మారింది. పరీక్షలకు హాజరు కావడం పై స్పష్టత కరువయ్యింది.పదవతరగతి పరీక్షల్లో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం అమలుకు పర్యవేక్షణాధికారిగా నియమితులైన భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తనిఖీలలో విషయం వెలుగు చూసింది. విద్యార్థిని పి.శాలిని విషయమై మండల స్థాయిలో స్థాయిలో పదవ తరగతి పరీక్షల పర్యవేక్షణ అధికారిగా నియమితులైన మండల విద్యాధికారి,దివ్యాంగరాలకు చదువు విషయమై సహకరించ వలసిన భవిత కార్యాలయ బాధ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్యాంగురాలైన బాలిక పరీక్ష రాసే విషయమై తమ బాధ్యత ఏది లేదంటూ ఒకరిపై ఒకరు నెపాలను మోపటం. సరికాదన్న వాదనలు వినవచ్చాయి. ఒక దశలో దివ్యాంగురాలు విద్యార్థి మంచం నుంచి కదలి లేని స్థితిలో ఉందంటూ బాధ్యులు సర్ది చెప్పే ప్రయత్నాలను చేసారు.ఈ దశలో ఎంపిడిఓ చొరవతో విద్యార్థిని భీమడోలు లోని భవిత కేంద్రానికి తెచ్చి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం తేలలేదు. ఇటీవల కాలంలో ప్రభుత్వం దివ్యాంగురాలు అయిన



విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు ఫీజు రాయితీని ఇచ్చింది. కనీస మార్కుల సాధనతో ఉత్తీర్ణులుగా గుర్తించేందుకు అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా హై స్కూల్ ద్వారా మండల విద్యాధికారి దివ్యాంగురాలైన విద్యార్థిని పేరును నమోదు చేయవలసి ఉంది. కానీ సదరు విద్యార్థిని విషయమై రాయితీ పరీక్ష ఫీజు చెల్లింపు వరకు మాత్రమే కొనసాగింది. ఆ తర్వాత ఏ విధమైన ప్రగతి కనపడలేదు. విద్యార్థికి భవిత కేంద్రం ద్వారా ఎస్కార్ట్ ,రవాణా అలవెన్సులు చెల్లిస్తున్నట్టు భవిత కేంద్రం తెలిపింది.మంచం నుంచి లేవలేని స్థితిలో ఉంటే, వారంలో ఒకరోజు భవిత కేంద్రం ఉపాధ్యాయులు విద్యను నేర్పవలసి ఉంది. కానీ ఆ విధంగా భవిత కేంద్రం స్పందించలేదని విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆరోపించారు.ఇక హైస్కూల్ విషయానికి వస్తే భవిత కేంద్రం ద్వారా దివ్యాంగు రాలైన విద్యార్థినికిరాయితీలు అందుతున్నట్టు తమ దృష్టికి రాలేదని, సదరు విద్యార్థిని బాధ్యత స్వీకరణలో భవిత కార్యాలయ బాధ్యత ఉన్న విషయం తమకు తెలియదని వారు ఉన్నతాధికారులకు తెలియజేసినట్టు సమాచారం. విచారణ సందర్భంగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపిడిఓ. నేరుగాదివ్యాంగురాలన విద్యార్థిని తల్లిని కలిశారు. విద్యార్థి ప్రభుత్వ సహాయంతో పదవ తరగతి పరీక్షలకు హాజరైతే కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఈనెల 19వ తేదీలోగా విద్యార్థిని వాస్తవ స్థితిని నమోదు చేసి,విద్యార్థిని పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సూచనలు సలహాలు ఎంతవరకు అమలులోనికి వస్తాయన్న విషయం త్వరలో తేలవలసి ఉంది.

# పల్లెల్లోనూ కనుమరుగవుతున్న సంక్రాంతి సందడి





హరినామ సంకీర్తనలు పాడుతూ రయ్యమని తిరుగుతూ ఇంటిముంగిటికి వచ్చేవారు. వీరు వీధి చివరన ఉండగానే ఇంటి ముంగిటకు మహిళలు బియ్యం, స్వయంపాకములతో సిద్ధమయి వారికి స్వాగతం పలికే దృశ్యాలు దాదాపు కనుమరుగయ్యాయని చెప్పాలి. హరిదాసులు వీధి మలుపు తిరగకుండానే డోలు, సన్నాయి మేళం తో ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు కలిసి గంగిరెడ్లను ఆటలాడిస్తూ సందడి చేసేవారు గంగిరెడ్లవారు. వీరి సందడి అంతా ఇంతా కాదనే చెప్పాలి. అయ్యవారికి దండం, అమ్మవారికి దండం, రాజా వారు, మహారాజ వారు అంటూ ఇంటిల్లపాదిని పొగడ్తలతో ముంచేత్తేవారు. రంగురంగుల వస్త్రాలతో, తలపాగాలతో ఉండే వీరు ఒక వ్యక్తి సన్నాయి, మరో వ్యక్తి డోలు వాయిస్తూ, కొత్త కొత్త సినిమాలు పాటలు పాడుతూ ఉంటే, మరో వ్యక్తి ఆ గంగిరెడ్లతో నాట్యం చేయిస్తారు. ఈ గంగిరెద్దుల విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేసేవి. గంగిరెద్దులతో దండాలు పెట్టించటం, గుండెలపై ఎక్కించుకోవటం, దూకించటం లాంటి విన్యాసాలకు ప్రతి ఒక్కరూ దాసోహం అయ్యేవారు. గంగిరెద్దు కాళ్లకు గజ్జలు కట్టి, కొమ్ములకు చంకీ దండలు, గంగిరెద్దుల అలంకరణకు ప్రత్యేకంగా రంగురంగుల వస్త్రాలను కప్పి కలర్ ఫుల్ గా తయారు చేసేవారు. వీరితో పాటే గ్రామీణ ప్రాంతాలలో జంగం దేవరులు కూడా సందడి చేసేవారు.చాట్రాయి మండలంలో సైతం ప్రస్తుత సంక్రాంతి సమయంలో అక్కడక్కడ తప్ప పల్లెల్లో, గ్రామాలలో సైతం అడపాదడపా కనిపిస్తున్న ఈ సంక్రాంతి సందడులు రానున్న రోజులలో కంప్యూటర్లలో చూడాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు.

**– కానరాని హరిదాసులు – గంగిరెద్దులవారు – జంగం దేవరులు**

**చాట్రాయి,మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ అంటేనే సందడికి మారుపేరు అని చెప్పుకోవాలి. ఇటువంటి సందడిని చేసే కళాకారులు పల్లెల్లో సైతం కానరాక పోవడంతో సంక్రాంతి సందడి కనుమరుగవుతున్నదని పల్లెవాసులు పేర్కొంటున్నారు. తెలుగువారికి మక్కువైన, సంప్రదాయమైన పండగల్లో సంక్రాంతి పండుగ పెద్దదని చెప్పాలి. నాటి కాలంలో ధనుర్మాసం ప్రారంభం నుంచే సంక్రాంతికి నెల ముందు నుంచే డు డు బసవన్నలతో గంగిరెద్దులవారు, హరిదాసులు, జంగం దేవరలు సందడి చేసేవారు. తెలుగింటి ఆడపడుచులు తెలతెలవారకముందే స్నానాలు ముగించుకుని ఇంటి ముంగిట రంగురంగుల రంగవల్లులు వేసేవారు. పొగ మంచు ప్రభావంతో చిమ్మ చీకట్లో సూర్యుడు ఉదయిస్తున్నాడనేసరికే హరిలోరంగ హరి అంటూ హరినామ సంకీర్తనలు పాడుతూ హరిదాసులు దర్శనమిచ్చేవారు. ఈ హరిదాసులు కాళ్లకు గజ్జులు, పంచకట్టు, మెడలో పూలమాల, చేతిలో చిడతలు, భుజాన తంబుర, నుదుటికి నామాలు, తలపై రాగి కలశముతో

# బాధిత కుటుంబానికి జై భీమ్ యువసేన ఫౌండేషన్ వితరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రతి నెల చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా దొడ్డిపట్ల గ్రామపంచాయతీ బండి వారి గొట్టు గ్రామానికి చెందిన గెద్దడ రాజేష్ ప్రమాదవశాత్తు మినీ వ్యాన్ బోల్తా పడి అక్కడక్కడే మృతి చెందాడు.

ఆయన కుటుంబానికి సహాయం చేశారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ ద్వారా సహాయం అందించమని కోరగా.ఈనెల విరాళంలో 17వేల రూపాయలు.శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వాళ్ళను గుర్తించి ప్రతి నెల రెండు కుటుంబాలకి సహాయం చేస్తున్న పౌండేషన్ సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ బుద్ధ యువజన గ్రామ సంఘం మాజీ ఉపాధ్యక్షులు కొంబత్తుల చిన్న వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సెక్రటరీ గడ్డం సందీప్,కొంబత్తుల వరప్రసాద్, పుల్లూరు నాగరత్నం, చిరంజీవి గెడ్డం సుమంత్ కుమార్ పాల్గొన్నారు,

# సంక్రాంతికి జూదం వద్దు - సాంప్రదాయమే ముద్దు : సిఐ కె రామకృష్ణ





**చాట్రాయి ,మేజర్ న్యూస్,** సంక్రాంతికి సాంప్రదాయం పేరిట జూదం వద్దని సాంప్రదాయమే ముద్దని నూజివీడు రూరల్ సీఐ కె.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కృష్ణారావు పాలెంలో కోడిపందాల బరులను చాట్రాయి ఎస్ ఐ డి రామకృష్ణతో కలిసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సిఐ కే రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు పేకాట గుండాట ఆటలతోపాటు అశ్లీల నృత్యాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జూద క్రీడల కారణంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. పలుచోట్ల చెడు అలవాట్ల కారణంగా జరిగే అనర్థాలను తెలియజేసే బ్యానర్లను ప్రదర్శించారు. కోడిపందాల బరులను ట్రాక్టర్‌తో దున్నించి స్తంభాలను ధ్వంసం చేశారు.

పండగ రోజులలో సైతం నిఘా ఉంటుందని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే చాట్రాయి పోలీసు స్టేషన్ ఆఫీసర్ 9440796455 నెంబరు లేదా 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కట్టుదిట్టమైన చర్యలు : సీఐ రమేష్



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, వినియోగం అరికట్టేందుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. ఎన్‌డిపిఎల్ , నకిలీ మద్యం కేసుల్లో గతంలో ఇన్వాల్వ్ అయిన పాత ముద్దాయిలపై నిఘా పెంచి, మొత్తం 17 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, వీరికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ, తిరిగి నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ నిర్వహించమని తెలిపారు. ఇతర రాష్ట్రాలు ,కేంద్రపాలిత ప్రాంతాల నుంచి పండుగకి వచ్చేవాళ్ళు చట్టం గురించి తెలియక అక్కడి ఎన్ డి పి ఎల్ పి మద్యం తీసుకువస్తే, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.అక్రమ మద్యం విక్రయాలు లేదా రవాణా గురించి సమాచారం ఉన్నట్లయితే, ప్రజలు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# స్వయం విశ్లేషణ తో లక్ష్యాన్ని సాధించ వచ్చు

**– విద్యార్థులకు మాజీ గవర్నర్ లయన్ కోటిరెడ్డి సూచనలు**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** విద్యార్థులు తమకు గల ఆసక్తులు, నైపుణ్యాలు, బలాలు–బలహీనతలు గుర్తించి వ్యక్తిత్వ లక్షణాలు, విలువలు అర్థం చేసుకోవడం ద్వారా తమ లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ,లయన్స్ క్లబ్ పూర్వపు మాజీ గవర్నర్ లయన్. ఏ. కోటిరెడ్డి సూచించారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ స్కూల్ ఆవరణలో పదవ ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ గైడెన్స్ సదస్సులో శనివారం ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హీల్ సంస్థ వ్యవస్థపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి : ఎస్ఐ నశీరుల్లా




**ఉండి, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉండి ఎస్సై మహమ్మద్ నశీరుల్లా అన్నారు. శనివారం ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం, కోలమూరు గ్రామాల్లో సంక్రాంతి పండుగపై ఆయన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో రంగవల్లికలు గ్రామీణ క్రీడలు భోగి మంటలు వంటి సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి జరుపుకోవాలని పేకాట కోడిపందాలు గుండాట వంటి జూదా క్రీడలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. అందుకు గ్రామాల్లోని పెద్దలంతా సహకరించాలని వారన్నారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిని మహిళా నేత రూత్ కళ పుట్టినరోజు వేడుకలు



**ఉండి, మేజర్ న్యూస్:** ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం మాజీ సర్పంచ్, ఉండి నియోజకవర్గ టిడిపి తెలుగు మహిళ అధ్యక్షురాలు, అగ్రహారం గ్రామ పార్టీ అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కళ జన్మదిన వేడుకలు శనివారం ఆమె నివాసం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు మాట్లాడుతూ రూత్ కళ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీలో కొనసాగుతూ టిడిపి అభ్యున్నతికి కృషి చేశారని పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకురాలు రూత్ కళ అన్నారు నియోజకవర్గంలోని టిడిపి మహిళా నేతలందరినీ ఏకతాటిపై నడిపిస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు అనంతరం పుట్టినరోజు కేక్ కట్ చేసి నాయకులంతా ఆమెకు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకన్న, సురవరపు వెంకటాచార్యులు ముగ్గళ్ళ సత్యనారాయణ, అరిమిల్లి గంగాధర్ కుమార్, రంపా వెంకటేశ్వర్లు, కొత్తకోట అనిల్, దోనేపూడి రాఘవ, పాలపర్తి బాలాజీ, కొల్లి మూర్తి, మునుకోలు గోపాలం, లోకనాథం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి కాలువ ఇలా ఉంటే ఆరోగ్యం ఎలా ?



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** శీతాకాలంలో అనేక రకాల వ్యాధులు ప్రజలను వెంటాడుతూ ఉంటాయి. 50శాతం వ్యాధులు తాగు నీటి వల్ల ఏర్పడుతూ ఉంటాయి. కాలువల ద్వారా సరఫరా అయ్యే నీటిలో మరణించిన కోళ్లు, ఇతర పశువుల కళేబరాలు, పారవేసిన తినుబండారాలు ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. ఈ నీటిని కులాయి చెరువులకు తోడి తాత్కాలికముగా ఫిల్టర్ చేసి తాగునీరుగా అందిస్తున్నారు.

కాలువ నీటిలో కలిసిన విష పదార్థాలు శుద్ధి కాకపోవటంతో వాటిని తాగిన ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. మండలంలోని జున్నూరు కాలువ ద్వారా అనేక గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. మల్లవరం గ్రామంలో చెరువులోకి పంప్ చేసే ప్రాంతంలో అనేక మరణించిన పశువుల కళేబారాలు నిల్వ ఉన్నాయి. వీటిని తొలగించి పరిశుభ్రమైన తాగునీరు అందించాలని ఇన్చార్జి సర్పంచ్, కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని పంచాయతీ బోర్డు పాలకవర్గ సభ్యులు గంట విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుభ్రత లేని ప్రాంతం నుండి నీటిని చెరువులోకి తోడటం ద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

## స్పెషల్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ గా పెంకి సత్యనారాయణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానికులు విశ్రాంత న్యాయశాఖ ఉద్యోగి పెంకి సత్య నారాయణ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వీరు గత 38 సంవత్స రాలుగా న్యాయ శాఖలో వివిధ విభాగంలో విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందారు. వీరు పాలకొల్లు ఏఎస్ఎన్ఎం డిగ్రీ కాలేజీలో డిగ్రీ చదివారు, విశాఖపట్నం ఎన్విపి లా కాలేజీలో న్యాయవిద్య అభ్యసించారు. వీరు గత శుక్రవారం నాడు గౌరవనీయ హై కోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులు మేరకు పాలకొల్లు స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట గా నియమితులు అయ్యారు.

# ఘనంగా ప్రారంభమైన ఎస్వికెపి గోల్డెన్ జూబ్లీ వేడుకలు








– అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి వర్మ,మంత్రి నిమ్మల,ఎమ్మెల్యే పితాని

**పెనుగొండ , మేజర్ న్యూస్ :** గ్రామీణ విద్యాభివృద్ధికి ఐదు దశాబ్దాలుగా విశేష సేవలు అందిస్తూ వేలాది విద్యార్థుల జీవితాలకు వెలుగు నింపిన ఎస్వికెపి కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.స్వర్ణోత్సవాల తొలి రోజు కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుని 4వేల మందికి పైగా విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులతో సందడిగా మారింది.కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, నరసాపురం పార్లమెంటరీ సభ్యులు, కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ,రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కళాశాల ఎన్.సి.సి. కాడెట్స్ ,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గౌరవ వందన చేయగా విద్యార్థినీ విద్యార్థులు కోలాటం, పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. స్వర్ణోత్సవ వేడుకల స్థూపాన్ని శాసన సభ్యులు పితాని సత్యనారాయణ ఆవిష్కరణ చేశారు.వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు మాట్లాడుతూ కళాశాల 1974 సంవత్సరంలో స్థాపించబడి దినదిన ప్రవర్ధమానం చెందుతూ ఈనాడు 16 డిగ్రీ కోర్సులతోనూ 6 పీజీ కోర్సులతోనూ మాత్రమే కాకుండా ప్రస్తుతం సాంకేతిక విద్య అయినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ లాంటి కోర్సులను కూడా ప్రవేశపెట్టడం జరుగుతున్నదని అన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వెంకట సూర్యనారాయణ మాట్లాడుతూ 200 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులతో ప్రారంభమైన ఈ సంస్థ 1980 గ్రాంట్ ఇన్ ఎయిడ్ వచ్చిందని 1993లో ఇంగ్లీష్ మీడియం తో పాటు హిందీ, సంస్కృతం రెండవ భాషగా ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం శాసనసభ సభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో స్థాపించబడిన ఈ కళాశాల విద్యా రంగంలో ఉన్నతి ప్రగతిని సాధిస్తూ 50 వసంతాలు పూర్తిచేసుకుని గోల్డెన్ జూబ్లీ సంబరాలు జరుపు కోవటం ఆనందదాయకమని తెలిపారు. సీనియర్ కార్యవర్గ సభ్యులు కోట్ల వెంకటేశ్వరరావు, నూలి సోమరాజు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య ,అతిథులను, పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం ముక్కామల పీఠాధిపతి శ్రీధర స్వామీజీ చేతుల మీదుగా 197 మంది విశ్రాంత ,ప్రస్తుత అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.గజల్ శ్రీనివాస్ గజల్స్ ,విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శన, సంగీత విభావరి వంటి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సభకు కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకురాలు కవిత కుమారి వందన సమర్పణ చేశారు.

## విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలు





**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు కోరుకొల్లు రోడ్డులోని జాగృతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించిన స్కూల్ అధినేత పానేం కిషోర్ బాబు. ఈవేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ బొమ్మానబోయిన విజయ లక్ష్మీ, టిడిపి తెలుగు యువత జిల్లా కార్యదర్శి పూలరాజి ,జనసేన పార్టీ నాయకులు కొల్లి బాబీ,టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను కిషోర్ బాబు ఘనంగా సత్కరించారు. నాయకులు మాట్లాడుతూ ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కిషోర్‌కి కృతజ్ఞతలు తెలిపి విద్యార్థులకు వారి తల్లితండ్రులకు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా నడుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట రాఘవులు, మాజీ ఆర్మీ సైనికులు జంగం డేవిడ్ రాజ్, వీరబత్తిన సుధా, లావేటి వేర శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు, జూద కార్యకలాపాలు జరగకుండా చూడాలి



**కామవరపు కోట, మేజర్ న్యూస్:** కామవరపుకోట మండలంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన సమన్వయ సమావేశంలో రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడా కూడా ఎటువంటి కోడిపందాలు, జూద కార్యకలాపాలు జరగకుండా ఉండటానికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశం జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్, కామవరపుకోట తహసిల్దార్ ఎలీషా, తడికలపూడి సబ్ ఇన్స్పెక్టర్ చెన్నారావు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మండలంలోని వివిధ గ్రామాల సచివాలయ , రెవెన్యూ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై చెన్నారావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలి. చట్టవిరుద్ధమైన కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. గ్రామ స్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలి అని తెలిపారు.

## తాడేపల్లిగూడెంకు రూ. 31 కోట్ల నిధులు

– రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రి డి.సి.జనార్ధన్ రెడ్డి





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రి డి.సి. జనార్ధన్ రెడ్డి పర్యటించారు. మీ పర్యటన సందర్భంగా పలురోడ్లకు నిధులు కేటాయించారు. ఇందులో భాగంగా విజయవాడ-విశాఖపట్నం రోడ్డు మరమ్మతుల కోసం రూ. 16.10 కోట్లు. నర్సాపురం-అశ్వారావుపేట రహదారి అభివృద్ధికి రూ. 2.5 కోట్లు, సిద్ధాంతం-తాడేపల్లి-వెంకటరామన్నగూడెం రోడ్డు పనుల కోసం రూ. 4.5 కోట్లు మంజూరు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల గుంతల పూడ్చివేత పనులకు రూ. 1061 కోట్లు వెచ్చిస్తున్న కూటమి ప్రభుత్వం.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్అండ్‌బీ శాఖ నిర్వీర్యమైందని విమర్శించిన మంత్రి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ల నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతాయని స్పష్టీకరణ.

పంచాయతీ రాజ్ శాఖ ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.2వేలు కోట్లు కేటాయించారనీ మంత్రి జనార్ధన్ రెడ్డి తెలియజేశారు. శిథిలావస్థకు చేరిన వంతెనల నిర్మాణానికి తదుపరి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# బధిర విద్యార్థులతో మమేకమైన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



పెదపాడు,మేజర్ న్యూస్ : పెదపాడు మండలం లోని ఏపూరు గ్రామంలో ఉన్న ఆదిత్య బధిరుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సందర్శించారు.అక్కడ ఉన్న విద్యార్థులతో మమేకం అయ్యి కాసేపు వారితో ముచ్చటించారు. పాఠశాలలో వారికి విద్యా బోధనా, సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో సమస్యలను గురించి పాఠశాల సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి దుప్పట్లు,నోట్ పుస్తకాలను కలెక్టర్ అందజేశారు. చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు చింతమనేని వెంకట రాధారాణి, నవ్యశ్రీ 'ది గివ్ బ్యాంక్ అనే కార్యక్రమం ద్వారా అక్కడి విద్యార్థిని విద్యార్థులకు కొత్త దుస్తులను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తో కలిసి అందజేశారు. పాఠశాల సిబ్బంది ఏ.వి.రమణ మాట్లాడుతూ ఆదిత్య బాధితుల పాఠశాలను 2006వ సంవత్సరంలో నెలకొల్పటం జరిగిందని, 2015-16 వ సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయుట జరుగుతున్నదన్నారు. పాఠశాల నందు 18 మంది దివ్యాంగులు డే-స్కాలర్స్, 56 మంది రెసిడెన్షియల్ గాను వసతి పొందుతున్నారన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి బి.రామ్ కుమార్, తహసీల్దార్ కృష్ణజ్యోతి, పాఠశాల సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీక--







- శ్రీ సూర్య సంక్రాంతి సంబరాలలో బొమ్మిడి సునీత నాయకర్

నరసాపురం, మేజర్ న్యూస్ : సంస్కృతి సంప్రదాయాలకు తెలుగు ప్రజల ఇష్టమైన పండుగ సంక్రాంతి అని నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొమ్మిడి సునీత నాయకర్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్ & డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గౌరవ అతిథులుగా డాక్టర్ లు శిరిగినీడి రాజ్యలక్ష్మి, మారంశెట్టి పద్మావతి,ఎల్. దేవి కృష్ణ, బి శేషు కుమారి,బి దీప్తి మాధురి, చినమిల్లి సుభాషిని,జెట్టి రాజ్యలక్ష్మి, జవ్వాది సూర్య సౌజన్య మొదటి వార్డ్ కౌన్సిలర్ సోమరాజు భవాని భరత్ 15 వార్డ్ కౌన్సిలర్ బొమ్మిడి సూర్య కుమారి,రొటేరియన్, గన్నాబత్తుల సత్యవతి, పోలిశెట్టి నళినిఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీతమాట్లాడుతూ" అన్ని పండుగల్లో కంటే సంక్రాంతి అతి పెద్ద వ్యవసాయ పండుగ, మూడు రోజులు చేసే ఈ పండుగ, మొత్తం మానవ జీవితానికి దర్పణం వంటిదన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మజీ , అకడమిక్ అడ్వైజర్ బి రామచంద్ర రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్, డాక్టర్ ఫాజిల్,డాక్టర్ కె.జానకిరామ్, డాక్టర్ ఆర్ సతీష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి పుల్లారావు, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ యు లక్ష్మీకాంత్, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి కృష్ణ గుప్తా, జాస్తి సుబ్బారావు, డి సురేష్, రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీనారాయణ ఇతర అధ్యాపకులతో పాటు ఆఫీసు సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 26 వేల కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధి పనులు





- మంత్రి బి.సి. జనార్ధనరెడ్డి వెల్లడి

ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో గత 9 నెలల కాలంలో 1021 కోట్ల రూపాయలతో 26 వేల కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధనరెడ్డి చెప్పారు. ఏలూరులో 2.60 కోట్ల రూపాయలతో చేపట్టనున్న గూడ్స్ షెడ్ ఆశ్రమ ఆసుపత్రి వరకు మినీ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రంగాలకు కూటమిప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలంటే రోడ్ల అభివృద్ధి తప్పనిసరన్నారు. యువనాయకుడు నారా లోకేష్‌కు పాదయాత్ర సమయంలో రోడ్ల దుస్థితిపై ప్రజలు విజ్ఞప్తి చేసారని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్ల పరిస్థితిని మారుస్తానని లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారన్నారు.ఏలూరు నగరంలో రోడ్ల అభివృద్ధికి 22.5కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు.

ముందుగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మంత్రి జనార్ధనరెడ్డికి పూల బొకేని అందించి స్వాగతం పలికారు. ఏలూరులో ప్రస్తుతం మంజూరు చేయవలసిన రోడ్ల వివరాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా,వాటిని కూడా మంజూరు చేస్తానని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు కో-ఆప్షన్ మెంబెర్స్ ఎస్ఎం ఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం, రహదారులు భవనాల శాఖ స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ ఎల్.శ్రీనివాసరెడ్డి,ఎస్ఈ కె. విజయరత్నం, ఈఈ వై.వి.కిషోర్ బాబూజీ, ఏఈ శేషు కుమార్, ఏపి యస్సి కార్పొరేషన్ డైరెక్టరు దాసరి ఆంజనేయులు, తహసీల్దార్ కె.గాయత్రిదేవి,ప్రభృతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : రూరల్ సీఐ రామకృష్ణ



చాట్రాయి, మేజర్ న్యూస్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని నూజివీడు రూరల్ సీఐ కె రామకృష్ణ వాహన దారులకు సూచించారు. మండలంలోని సూరం పాలెంలో శనివారం సాయంత్రం చాట్రాయి ఎస్సై డి రామకృష్ణతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు.శీతాకాలం కాబట్టి మంచు పడే సమయంలో, చలిలో అత్యవసరమైతేనే ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించాలని సూచించారు. మంచు పడే సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తూ లైట్లు వెలిగించుకుని ప్రయాణాలు సాగించాలన్నారు. వాహనాలలో సరైన ధ్రువపత్రాలు లేని వారిపై, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించారు. వాహనదారులు హెల్మెట్ ధరించటం, సీటు బెల్ట్ పెట్టుకోవడం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ నేత విద్యాసాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాకి లక్ష్మి



కొయ్యలగూడెం రూరల్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రజాసేవ, రాజకీయ విశ్లేషకులు,మాజీ ఏపేదా డైరెక్టర్ ఇండియా, కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందినటు వంటి గొడవర్తి విద్యాసాగర్‌కు ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి ఆయన స్వగృహం వద్దకు విచ్చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ రంగంలో ఆయన చేసినటువంటి విశేష సేవలను ప్రశంసించారు. మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షులు గుబ్బా రాంబాబు, మరియు కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎంపీ పుట్టా ,ఆప్కాబ్ చైర్మన్ గన్ని





భీమడోలు,మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం సాయంత్రం భీమడోలులో మాధురి కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, బీజేపీ ఇంచార్జ్ శరణాల మాలతీరాణి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థినులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన రంగవల్లులను ఎంపీ తిలకించి అభినందించారు. అనంతరం గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే గంగిరెద్దుల ఆటను వీక్షించి సందడి చేశారు. భోగిమంట వెలిగించి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. సంప్రదాయానికి అనుగుణంగా కత్తి కట్టని కోడిపుంజులతో నిర్వహించిన కోడిపందాలను పరిశీలించి, గ్రామీణ పండుగల ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో మాధురి కళాశాల కరస్పాండెంట్ ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రత్తి మదన్, ఏఎంసీ చైర్మన్ శేషగిరి, పుల్లయ్యనాయుడు, ప్రవీణ్ పటేల్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.